

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం

**వాజేడు, రాజముద్ర న్యూస్ :** మండల కేంద్రంలో పేరూరు,చిన్న గొల్లగూడెం,రాంపురం గ్రామాలలో ఓడ బలిజ కులస్తులు శుక్రవారం ప్రపంచ మత్స్యకార దినోత్సవాన్ని జెండా ఆవిష్కరించి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా జరుపుకున్నారు.సందర్భంగా ఓడ బలిజ సేవా సంఘం మండల అధికారి ప్రతినిధి బొల్లె ఆదినారాయణ మాట్లాడుతూ..ఆకలితో ఆట, సముద్రం పై వేట పడవ ప్రయాణం చేస్తూ కడలి అలలకి ఎదురెల్లి చాపలు పట్టి కడుపు నింపుకునే వారు మత్స్యకారులని, సముద్రాన్ని జీవనాధారంగా చేసుకొని,ఎగిసిపడుతున్న కెరటాలతో నిత్యం పోరాట జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మత్స్యకారులను ఓడ బలిజ కులస్తులను, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, గుర్తించి పడవలు, వలలు, మోటార్ సైకిల్, అందించి వారి జీవనోపాధికి అన్ని విధాలుగా ఆదుకోవాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో ఓడ బలిజ యువ సైన్యం, కుల పెద్దలు, గ్రామ అధ్యక్షులు, మండల నాయకులు, పెద్దఎత్తున పాల్గొని నినాదాలు చేశారు.




## విద్యార్థులకు చెకుముకి పోటీలు

**వాజేడు, రాజముద్ర న్యూస్:** వాజేడు నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, జన విజ్ఞాన వేదికల సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్సు సంబరాలు - 2025 నిర్వహించారు. పాఠశాల స్థాయిలో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కె అక్షిత,సి హెచ్ మహేష్,లు ప్రథమ స్థానంలో నిలిచారు. డి రాణా ప్రతాప్, పి దుర్గాశ్రీ ద్వితీయ స్థానం పొందారు.పేరూరు ఆశ్రమ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి ఉదయ కుమార్, జె సాత్విక్ ప్రథమ స్థానం, ఎజిహెచ్ఎస్ విద్యార్థినిలు టి జ్యోశ్నవి, కె తన్మయ ద్వితీయ స్థానం పొందారు.ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న విద్యార్థినీ,విద్యార్థులను ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ..విద్యార్థులు చదువులో పోటీ తత్వాన్ని అలవర్చుకోవాలని, నిత్యం శాస్త్రీయ విజ్ఞానాన్ని అధ్యయనం చేయాలని అన్నారు.జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వర రావు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.వేణుగోపాల్, మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల,ఆశ్రమ పాఠశాలల గైడ్ టీచర్లు చల్లగురుగుల మల్లయ్య, బుచ్చిబాబు,పవన్, ఎస్.ఓ.సుజాత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఇలియాస్ షరీఫ్ జన్మదిన వేడుకలు

### పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ సభ్యులు

**శేరిలింగంపల్లి, రాజముద్ర న్యూస్:** మియాపూర్ 108 కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇలియాస్ షరీఫ్ పుట్టినరోజు సందర్భంగా ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కే ప్రసాద్ వారిని కలసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది. అలాగే మియాపూర్ 108 సభ్యుడు ప్రగతి ఎంక్లేవ్ వాస్తవ్యులు అబ్బూరి పెద్దబాబు పుట్టినరోజు సందర్భంగా ఇలియాస్ షరీఫ్, డి ఎస్ ఆర్ కే ప్రసాద్ లు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించడంజరిగినది. మియాపూర్ 108 డివిజన్ నుండి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ టీమ్ సభ్యులు, ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, ప్రసాద్ ఫౌండేషన్ సభ్యులు ఎం.ఆర్.కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీను, సుదులగుంట్ల ప్రసాద్ చౌదరి, శ్రీకాంత్, పెద్దబాబు, మధు సుధన్ రెడ్డి, తులసి, బాలు, పవన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, మధు ఇలియాస్ షరీఫ్ కు పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.



## విద్యుత్ స్తంభాలు ఏర్పాటు

**వాజేడు,రాజముద్ర న్యూస్:** వాజేడు మండల పరిధిలోని పేరూరులో గత పది సంవత్సరాలుగా విద్యుత్ సమస్యతో ఎస్సీ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వీధి సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టింది. భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ సహకారంతో ప్రత్యేక నిధులు కేటాయించి 64 వేల రూపాయలతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు.ఈ విద్యుత్తు లైను కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ అనునిత్యం పనిచేస్తుందని, గత ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులు పడ్డారని ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్కే కాజావలి,కాకర్లపూడి కళ్యాణ్,నల్లగాస్ రమేష్ యాదవ్,గుడ్డే సాయిబాబు,కురుసం కృష్ణమూర్తి, బొల్లె వెంకన్న,ఆత్మకూరి ప్రవీణ్,అరికెళ్ల రఘుపతి, అరకిల మల్లయ్య, కలుగూరి ఎర్రం బాబు, తిప్పనపల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో పెరుగుతున్న పేదరికం.. నిరుద్యోగం

- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం
- ప్రచార జాతకు ఘన స్వాగతం



**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** దేశంలో పేదరికం, నిరుద్యోగం పెరుగుతుందని రాజ్యాంగ వ్యవస్థను బిజెపి నాశనం చేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.సిపిఐ వందేళ్ళ చరిత్రను ప్రజానీకానికి చాటేందుకు వందేళ్ళ ముగింపు సభ విజయవంతానికి ఈనెల 15న గద్వాల ప్రారంభమైన బస్సు జాత శుక్రవారం సూర్యాపేట జిల్లా నుంచి ఖమ్మం జిల్లాలోని పైనంపల్లి వద్ద జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్,కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు.పైనంపల్లి నుండి నేలకొండపల్లి మండలం కేంద్రంకు బైక్ ర్యాలీని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వాళ్లకి ఎదురొడ్డి పోరాడి దేశానికి సంపూర్ణ స్వతంత్రం కావాలని మొట్టమొదటిసారిగా గర్జించిన పార్టీ సిపిఐ అన్నారు.దేశంలో రజాకారులకు, భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేసిన పార్టీ సిపిఐ అని తెలిపారు.భారతదేశంలో అనేక ఉద్యమాలను కమ్యూనిస్టు పార్టీ ముందుండి నడిపించిందని,బిజెపి దేశం కోసం పోరాడలేదని, ఏ ఒక్క నాయకుడు కూడా ఒక్కరోజు జైలుకు వెళ్లలేదని,దేశభక్తి పేరుతో ఓట్లు అడుగుతారని విమర్శించారు.మతోన్మాదంతో బిజెపి అధికారంలోకి వచ్చిన పదేళ్ల పాలనలో ఒక్క సమస్య పరిష్కారం చేయలేదని,ప్రజల మధ్య మత విద్వేషాలు భావోద్వేగాలు రెచ్చగొడుతూ అధికారం నిలబెట్టుకుంటుందని ధ్వజమెత్తారు.సంపన్నులు మరింత సంపన్నులుగా పేదలు మరింత పేదలుగా అవుతున్నారని తెలిపారు.రాజ్యాంగాన్ని ఉల్లంఘించి ఆదివాసులను మావోయిస్టులను జైల్లో పెడుతున్నారని అన్నారు.దేశంలో జరిగే ఉద్యమానికి ఖమ్మం జిల్లాలో డిసెంబర్ 26న జరిగే జరిగే బహిరంగ సభ ప్రేరణ కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు,సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్,ఏఐవైఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రామకృష్ణ,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి తోట రామాంజనేయులు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు మిడికంటి వెంకటరెడ్డి,మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు, శ్రావణ్,మహేష్,ఇటిక్యాల రామకృష్ణ,మండల కౌన్సిల్ సభ్యులు కర్నాటి నళిని రాణి, తమ్మిశెట్టి మమత,అనంత పుల్లయ్య,కృష్ణంరాజు, పోలంపల్లి నారాయణ, కుంచెం బిక్షం,కృష్ణ, ముత్యాల వెంకటేశ్వరరావు,పాలపాటి అశోక్, చిర్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అపరిశుభ్రంగా శంకర్‌పల్లి ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు

- ఆదాయం ఎక్కువ, అభివృద్ధి తక్కువ
- మున్సిపల్ శాఖ నిర్లక్ష్య వైఖరితో ప్రజలకు ఇక్కట్లు



**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** శంకర్ పల్లి ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు ఏళ్ల తరబడి అపరిశుభ్రంగా కనిపిస్తున్న పట్టించుకునే నాధుడు లేకపోవడం సిగ్గుచేటు. హైదరాబాద్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న శంకర్ పల్లి ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితి గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది. ఎందుకంటే నిత్యం వేలాదిమంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ ఆర్టీసీ బస్టాండ్ పరిస్థితి దారుణంగా తయారయింది. ప్రతి రోజు ఈ బస్టాండు నుండి మెహిదీపట్నం, పటాన్చెరు, సంగారెడ్డి, చేవెళ్ల, వికారాబాద్, మోమిన్ పేట్, మర్పల్లి, బంటారం వంటి ప్రాంతాలకు వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఆర్టీసీ బస్టాండ్ సముదాయం షాపుల రెంటు నెలకు లక్షల్లో హైదరాబాద్ -2 డిపో (దిల్సుఖ్ నగర్)కు చేరుతుంది. ఆదాయం దండిగా ఉన్న అభివృద్ధిలో మాత్రం కనీస వసతులు లేకపోవడం విడ్డూరం. ముఖ్యంగా బస్సులు బస్టాండ్ నుంచి వెలుపలుకి వచ్చే దారి మొత్తం పగలు రాత్రి తేడా లేకుండా మూత్రవిసర్జనతో కంపు కొడుతుండగా, మరో వైపు ఇదే దారిలో రాత్రిపూట విద్యుత్ దీపాలు లేకపోవడం వలన చీకటిగా మారుతుంది. బస్సులు బయటకి వచ్చే దారి గుండా పాఠశాల విద్యార్థులు మహిళలు వెళ్లాలంటే ముక్కు మూసుకొని, తలదించుకొని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. బస్టాండ్ కు చెందిన దుకాణాల సముదాయాల వారు బస్టాండ్ ఆవరణలో గల ఖాళీ స్థలంలో వేస్టేజీ పారవేయడంతో, భరించలేని వాసనతో పాటు పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రంగా తయారయింది. శంకర్ పల్లి మున్సిపల్ ఏర్పడి దాదాపు ఆరు సంవత్సరాలు పూర్తయినప్పటికీ... ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉండటానికి కారణాలు ఏమిటో వారికే తెలియాలి మరి. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ యోగేష్ ను వివరణ కోరగా మున్సిపల్ సిబ్బంది బస్టాండ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తున్నారని, ఆర్టీసీ వారి సహకారం ఉంటే బస్టాండ్ పరిసర ప్రాంతాలను మరింత పరిశుభ్రంగా చేస్తామన్నారు.

## పేదోడి సొంత ఇంటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్



**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** శంకర్ పల్లీ మండలం ఎల్వర్తి గ్రామస్తుడు, కొత్తపల్లి వాసి జ్యోతి రామ్ చందర్ లకు ప్రభుత్వం తరుపున ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కావడంతో వారు నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన చేవెళ్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పామెన భీమ్ భరత్. వారికి నూతన గృహ ప్రవేశ శుభాకాంక్షలు తెలిపడం జరిగింది. ఈ సందర్బంగా భీమ్ భరత్ మాట్లాడుతూ... సొంతిల్లు అనేది ఓ కళ, మనకంటూ ఓ గూడు ఉంటే ఆ నీడన కారం, రొట్టె తిన్నా కూడా తృప్తిగా ఉంటుందని అయన అన్నారు. సొంత ఇంటి కళతో సంతృప్తిగా జీవనం ముందుకు తాగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తోని పేదోడి సొంత ఇంటి కల నిజమవుతుందని, కాంగ్రెస్ అంటే ఎన్ని పేదల పక్షపతని సందర్బంగా భీమ్ భారత్ అన్నారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, జాతీయ నాయకులు శేరి అనంత రెడ్డి, రాష్ట్ర నాయకులు ఉదయ్ మోహన్ రెడ్డి, శంకర్ పల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, కొండ పెంటయ్య, మాజీ కౌన్సిలర్ శ్రీనాథ్ గౌడ్, డైరెక్టర్స్ శంకర్, శివ యాదవ్ , ప్రశాంత్ రెడ్డి, ఇంద్ర రెడ్డి, సుధాకర్ రెడ్డి, హరి యాదవ్, కె విరేష్, వై మల్లేష్, పి మల్లేష్, ఎన్ శ్రీనివాస్, కె రాకేష్, జె విష్ణు, ఎం శివ, మనీష్ రెడ్డి, లక్ష్మయ్య, కుమార్, రామచందర్, నర్సింలు మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయించిన టంగటూరు

### బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాణిక్య రెడ్డి



**శంకర్ పల్లి, రాజముద్ర న్యూస్:** శంకర్ పల్లి మండల పరిధిలోని టంగటూరు గ్రామం నుండి మోకిల గ్రామానికి వెళ్లే రహదారి పూర్తిగా గుంతల మయంగా మారిపోయింది. దీంతో ఆ రోడ్డు వెంట వెళ్లే విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగస్తులు, మహిళలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం గమనించిన అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు మాణిక్య రెడ్డి వెంటనే స్పందించారు. శుక్రవారం గుంతలు పడ్డ రోడ్డుపై మొరం పోయించి, జెసిబి సహాయంతో చదును చేయించారు. ఈ సందర్బంగా మాణిక్య రెడ్డి మాట్లాడుతూ....తన గ్రామం కోసం సేవ చేయడానికి ఎల్లప్పుడూ తన వంతు సహాయంగా ముందుంటానని ఆయన తెలిపారు. గ్రామ శ్రేయస్సు తన ప్రధాన కర్తవ్యమని, గ్రామ అభివృద్ధికి తన తోడ్పాటు ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు. రోడ్డుకు మరమ్మత్తులు చేయించిన మాణిక్య రెడ్డికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్షుడు వెంకటేష్, రాజు, కృష్ణ, జనార్దన్ తదితరులు ఉన్నారు.



## బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ఆత్మకూరు( ఎం ).రాజముద్ర న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు( ఎం) మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల యువజన నాయకులు గంధమల్ల వినోద్. దుంప రాజు,వనం రవి. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలుకు, ప్రజాపాలనకు ఆకర్షితులై, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వ విప్ శాసన సభ్యులు శ్రీ బీర్ల ఐలయ్య కి ఆకర్షితులై నేడు బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు...ఈ కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా. ఎంపీపీ తండా మంగమ్మ. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేష్. బత్తిని ఉప్పలయ్య.మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు...



## గ్రామ పాలన ఆఫీస్‌ను ప్రారంభించిన చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య

**మొయినాబాద్, రాజముద్ర న్యూస్:** మొయినాబాద్ పట్టణంలో ఎమ్ఆర్ఓ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మించిన గ్రామ పాలన ఆఫీస్ (జీపీవో)ను ప్రారంభించిన చేవెళ్ల శాసనసభ్యులు కాలె యాదయ్య. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితులకు చేయూత ఆర్థిక సాయం

**వాజేడు రాజ ముద్ర న్యూస్ :** మండల కేంద్రంలో కడేకల్ గ్రామంలో కాఫేడు స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో మారుమూల గ్రామ ప్రాంతంలో వరద బాధితులకు నిత్యవసర సరుకులు, 139 కుటుంబాలకు 10కేజీల బియ్యం,కేజీ పంచాదార, నూనె కేజీ, దుప్పట్లు,పప్పు,చింతపండు,మసాలా,పసుపు శనగలు, కారం, బరకం 3 వేల రూపాయల విలువ చేసే సామాగ్రిలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పేరూరు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గుర్రం కృష ప్రసాద్, డాన్ బోస్కో రీజనల్ కోఆర్డినేటర్ ప్రణయ్, కాఫేడ్ స్వచ్ఛంద సేవ సంస్థ లూర్థు రాజు హాజరు హాజరయ్యారు.పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న కాఫేడ్ స్వచ్ఛంద సేవ సంస్థను మరెన్నో సేవ లు అందించాలని వరద బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.కాఫేడ్ స్వచ్ఛంద సేవ సంస్థ డైరెక్టర్ లూర్థు రాజు మాట్లాడుతూ..మారుమూల గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని, గ్రామంలోనీ ఆచార సాంప్రదాయం మరచి పోతున్నారాని మన ఆచారాలను కాపాడుకోవాలని తెలియజేశారు.ఏజెన్సీ ఏరియా ప్రాంతంలో ఉపయోగపడే వివిధ పథకాలు అభివృద్ధి పనులను చేయడం జరుగుతుందని, కొనియాడారు.అలాగే బడి మానేసిన విద్యార్థులకు పాఠశాలలో చేర్పించే విధంగా చెయ్యాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కోఆర్డినేటర్ గొంది కామేష్, గొంది హనుమంత్, వెంకటాపురం వాజేడు మండల యానిమేటర్స్ ప్రశాంత్,నరేష్,భాస్కర్,ఇందిరా, సుజల పద్మ భాస్కర్, రమాదేవి, స్వరూప , ప్రసాద్,కడేకల్ గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు





## రోడ్ ప్రమాదంలో భార్యభర్తలకి తీవ్రగాయాలు

### ఆర్థిక సాయం కోసం ఎదురుచూస్తున్న పేద దంపతులు

**ఖమ్మం, రాజముద్ర న్యూస్ :** హాయిగా సాగిపోతున్న దంపతుల దాంపత్య జీవితాన్ని రోడ్ ప్రమాదం అంధకారంలోకి నెట్టి వేసింది.సరదాగా కలసి వస్తూ కాసేపట్లో ఇంటికి చేరుకుంటాం అనే లోపే ఊహించని రోడ్ ప్రమాదం వారిని కోలుకోలేని విధంగా దెబ్బతీసింది.కూసుమంచి మండల కేంద్రానికి చెందిన ఇనుగుర్తి వీరేంద్రచారి పెయింటర్ గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఇటీవల ఓ పని నిమిత్తం భార్యతో కలిసి ద్విచక్ర వాహనం పై గుంటూరు వెళ్లి తిరిగి స్వగ్రామం వస్తుండగా రోడ్ ప్రమాదానికి గురయ్యారు.ఈ ప్రమాదంలో భార్య,భర్తలు ఇరువురు తీవ్రంగా గాయపడ్డారు.వీరేంద్రచారి కుడి చేతి నరాలు తెగి,చర్మం కోల్పోయి ఎముకలు కనబడుతున్నాయి.పరిస్థితి విషమించడంతో చేయి తొలగించాలని వైద్యులు సూచిస్తున్నట్లు కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు.రెక్కాడితే గాని డొక్కాడని పేద కుటుంబం కావడంతో శస్త్ర చికిత్స చేయించే స్థోమత లేక ఆర్థిక సాయం కోసం దీనంగా ఎదురు చూస్తున్నారు.నిస్సహాయ స్థితిలో ఉన్న వీరేంద్ర చారి దంపతులకి దాతలు ఎవరైనా దయ తలచి ఆర్థిక సాయం చేస్తే మెరుగైన వైద్యం అందించవచ్చుని వేడుకుంటున్నారు.ఆర్థిక సాయం చేయాల్సిన సహృదయులు తన సోదరుడు నాగచారి చరవాణి సంఖ్య 9705345383 కి ఫోన్ పే చేయాలని కోరుతున్నారు.

